తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
6 ఏప్రిల్ 2024
పేజీలు : 08





# జన జాతర సర్వం సిద్ధం



## తుక్కుగూడ సభకు భారీగా ఏర్పాట్లు

- నేటి ఎన్నికల సభకు హాజరవుతున్న అగ్రనేతలు
- అసెంబ్లీ తరహాలో చరిత్ర సృష్టించాలని రేవంత్ లక్ష్యం



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :**
అసెంబ్లీ ఎన్నికల సమరాన్ని ఏ వేదిక నుంచి ప్రారంభించిందో.. అదే వేదిక నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. బిఆర్ఎస్, బిజెపిలను తుంగలో తొక్కి తమ ప్రాబల్యం చాటుకోవడంతో పాటు, అత్యధిక పార్లమెంట్ సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. వివిధ పథకాలతో ఇప్పటికే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కాంగ్రెస్ శనివారం నాటి తుక్కుగూడ సభతో చరిత్ర సృష్టించాలని చూస్తోంది. జనజాతర సభ మోత మోగిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు



# గాల్లో ప్రాణాలు

## అక్రమంగా నిర్మించిన ఆసుపత్రిపై చర్యలేవి?




- ఫిర్యాదులు ఎన్ని వచ్చినా పట్టించుకోని అధికారులు
- నకిలీ ధ్రువపత్రాలతో ఆసుపత్రి నిర్వహణ ?
- ఆసుపత్రి పక్కనే ప్రమాద రూపంలో పొంచి ఉన్న పెట్రోల్ బంకు
- ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం
- భారీ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగితేకాని పట్టించుకోలేని స్థితిలోపై స్థాయి అధికారులు

మెయిన్‌లో

## పోలింగ్ శాతం పెంపే లక్ష్యం

2

- దేశం కోసం ఓటు, నా మొదటి ఓటు దేశం కోసం, ఓటు దేశ భవిష్యత్తు కోసం,
- ఎన్నికల పర్వం దేశానికి గర్వం అనే నినాదాలతో స్వీప్ ఆధ్వర్యంలో ఉప్పల్ స్టేడియం ఓటర్లను చైతన్య పరుస్తూ విస్తృతంగా ప్రచారం



# నిషేధిత డ్రగ్స్‌తో నిందితుడు అరెస్ట్

## 5 గ్రాముల ఎంఓఎంఏ నిషేధిత డ్రగ్స్, సెల్ ఫోన్స్ స్వాధీనం






**రాజేంద్రనగర్, ఏప్రిల్ 5 (జనం సాక్షి) :**
నిషేధిత ఎంఓఎంఏ డ్రగ్స్‌ను విక్రయిస్తున్న నిందితున్ని మాదాపూర్ డిసిపి ఎస్ఓటి, రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సన్ సిటీ వద్ద అరెస్టు చేసి నిషేధిత ఎంఓఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు. శుక్రవారం రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమర్‌వత్ మండలం పెద్దమద్దూరు గ్రామానికి చెందిన పి.జయచంద్(26) అనే వ్యక్తి, గుంటూరులోని

మిగితా 2లో



## జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం,ఏప్రిల్5, జనం సాక్షి:**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంద్రారెడ్డి స్మారక భవనం లో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయాన్ని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసినటువంటి విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ మేరకు అక్కడ ఉన్న సదుపాయాలని సమస్యలని ఆమె అడిగి తెలుసుకున్నారు మీరు అడిగిన పుస్తకాలు లేని పక్షంలో లైబ్రేరియన్‌కి నోటు రాసి ఇచ్చిన ఎడల తక్షణమే అట్టి పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# రంజాన్ మాసం ఉపవాసంతో మంచితనం, సంస్కారం

**రంజాన్ మాసం సందర్భంగా దావత్ - ఏ - ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (జనంసాక్షి) :** చందానగర్ డివిజన్ దీప్తి శ్రీనగర్ పరిధిలో బిఆర్ఎస్ నేత సాజిద్ నేతృత్వంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'దావత్ – ఏ – ఇఫ్తార్' విందు కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గారికి పూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఈ సందర్భంగా నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్ధనలలో సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ మాస సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులలో తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు మతభేదం లేకుండా పాల్గొంటుండడం, సంతోషకర వాతావరణంలో ఇఫ్తార్ విందులను నిర్వహిస్తుండడం మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా భావించవచ్చని అరికెపూడి గాంధీ అన్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ ఆశాభావం వ్యక్తంచేశారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచితనం, సంస్కారం అలవడుతుందని, మతసామరస్యానికి గొప్ప ప్రతీకయని





ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి ఉండాలని, తద్వారా దేశ రాష్ట్ర ప్రగతిలో అందరూ పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో ముస్లింల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, మానిఫెస్టోలో జోడించని అభివృద్ధి కార్యక్రమాలనుకూడా ముఖ్యమంత్రి కేసీఆర్ కాంక్షించి సాక్షాత్కరించడం జరిగిందని అరికపూడి గుర్తు చేశారు. రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేస్తారని, ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లా శోభన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, ప్రవీణ్, అక్బర్ ఖాన్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, అంజాద్ పాషా, భగత్, మహమ్మద్ మోహియోద్దీన్, జిలాని పాషా, సుభాని నయీమ్, షేక్ యూసఫ్ పాషా, సయ్యద్ నయీమ్, షౌకత్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గర్వించదగ్గ నేత జగ్జీవన్‌రామ్

**నివాళులర్పించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి**

**సిటీబ్యూరో (జనంసాక్షి) :**

అత్యంత పేదరికంలో జన్మించి అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బషీర్‌బాగ్‌లోని ఫతే మైదాన్, తార్నాకలోని ఇసుక బావి, శాంతినగర్‌లోని వారి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోతె శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల గొంతుకగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుల్లో జగ్జీవన్‌రామ్ ఒకరని వివరించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# అయానోస్పిరిక్ ఫిజిక్స్, స్పేస్ వెదర్ రీసెర్చ్‌లో వ్యూహాత్మక భాగస్వామ్యం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధనా సంస్కృతికి ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయం కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ, ఇర్కుట్స్క్, రష్యాలో వున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్–టెరెస్ట్రియల్ ఫిజిక్స్ ఆఫ్ ది సైబీరియన్ బ్రాంచ్ ఆఫ్ రష్యన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (ISTP SB-RAS)తో అవగాహన ఒప్పందం (MOU) చేసుకోవటం ద్వారా అధికారికంగా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని వెల్లడించింది. ఈ భాగస్వామ్య ఒప్పందం ముఖ్యంగా అయానోస్పిరిక్ ఫిజిక్స్, స్పేస్ వెదర్ డొమైన్‌లలో శాస్త్రీయ, విద్యాపరమైన సహకారాన్ని ప్రోత్సహించడంలో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ భాగస్వామ్యం యొక్క ప్రాథమిక లక్ష్యం కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ, ISTP SB-RAS మధ్య సంబంధాలను మెరుగుపరచడం, ఉమ్మడి శాస్త్రీయ ప్రయత్నాలు, సాంకేతిక పురోగతిని సులభతరం చేయడం. కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధ సారధి వర్మ మాట్లాడుతూ.. కలిసికట్టుగా, మేము శాస్త్రీయ సమాజానికి అర్ధవంతమైన సహకారం అందిం చడానికి, అయానోస్పిరిక్ ఫిజిక్స్, స్పేస్ వెదర్ సంక్లిష్ట దృగ్విషయాలపై మా అవగాహనను మెరుగుపరుచుకోవటానికి ఎదురుచూస్తున్నాము' అని అన్నారు .

# దేశ ప్రజానీకానికి భరోసా తుక్కుగూడ జనజాతర

**ప్రతి ఒక్కరూ కదిలిరండి : మోతె శోభన్‌రెడ్డి, శ్రీలత శోభన్‌రెడ్డి పిలుపు**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** నేడు తుక్కుగూడలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జన జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మాజీ గౌరవ అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే, కాంగ్రెస్ యువ నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ



సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ముఖ్యనేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. దేశ భవిష్యత్‌కై కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో విడుదల చేయడానికి తుక్కుగూడకు జీహెచ్ఎంసీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. యావత్ దేశానికి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో రూపొందించిన కాంగ్రెస్ మేనిఫెస్టోను చాటి చెప్పేలా తరలిరావాలన్నారు. తెలంగాణ గడ్డ నుండే యావత్ దేశ ప్రజానీకానికి భరోసా కల్పించడానికి తుక్కుగూడ జన జాతర అని ఈ సందర్భంగా స్పష్టం చేసారు.

# చేవెళ్ళ కాంగ్రెస్ జనజాతర సభను విజయవంతం చేయండి

**హస్తం పార్టీ నేతలు, కార్యకర్తలకు ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పిలుపు**



**మొయినాబాద్ (జనంసాక్షి) :** శనివారం నిర్వహించ తలపెట్టిన జనజాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీ డాక్టర్ జి.రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. హస్తం పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుక్రవారం ఆయన సూచించారు. దేశ భవిష్యత్తుకు ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి కాంగ్రెస్ పార్టీ "జంగ్ సైరన్" మోగించనుందని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసా (మేనిఫెస్టో)ను ఈ వేదిక నుంచే కాంగ్రెస్ అధినాయకత్వం విడుదల చేయడం హర్షణీయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుందని, చేవెళ్ళ బంపర్ మెజార్టీతో గెలుస్తామని రంజిత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తంచేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తుక్కుగూడ సభకు పెద్ద సంఖ్యలో హాజరు అవుతున్నట్టు ఈ మేరకు జన సమీకరణ చేస్తున్నామని వివరించారు.

# కొండన్న కొంగొత్త రాగాలు

## బీజేపీతో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతా?
## మీ మాటంటే మీరంటే జనం నవ్విపోతారు కొండా గారూ?
## దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అండా దండా కాంగ్రెస్సే..

**రంగారెడ్డి/చేవెళ్ల (జనంసాక్షి)**

అబద్ధాలను వల్లె వేయటంలో బత్తాయిలకు.. అదేనండీ బీజేపీ నేతలకు మించిన వారెవరూ ఉండరేమో.. తిమ్మిని బమ్మిని చేయటంలో, ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పటంలో వారు సిద్ధహస్తులు. ఈ దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకొస్తామని బల్లగుద్ది చెబుతున్న కాషాయ పార్టీ ఏలుబడిలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమా..? దళితులు, బలహీన వర్గాలు, మైనారిటీలపై ఈ పదేండ్ల కాలంలో జరిగిన దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు చాలవా..? ఈ ఘోరాలు చాలక మళ్లీ కాషాయ పార్టీని మళ్లీ ఓట్లేసి.. మన గోతిని మనమే తవ్వుకోవాలా..? ఇప్పుడివన్నీ చేవెళ్ల ఓటర్ల మెదళ్లలో నానుతున్న ప్రశ్నలు. ఎందుకంటే ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి... కొండా విశ్వేశ్వరరెడ్డి గారు గురువారం రంగారెడ్డి జిల్లా పెద్దేముల్ మండలంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ... బీజేపీ పోకడలకు విరుద్ధమైన ప్రకటలను గుప్పించారు. ఆ పార్టీ స్వభావానికి, సైద్ధాంతిక ప్రాతిపదికకు పునాది ఆరెస్సెస్



భావజాలం. దాని ప్రకారం చాతుర్వర్ణ వ్యవస్థ ఈ దేశంలో అమలు చేయాలన్నది కమలం పార్టీ లక్ష్యం. అంటే బ్రాహ్మణాధిత్య భావజాలం పరిఢవిల్లాలి, ఆ భావజాలం పాదాల కింద శూద్రులు, బలహీనవర్గాల వారు నలిగిపోవాలి. కానీ కొండా ఆ సభలో చెప్పిన మాటేంటంటే.. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలోని ప్రజలు, ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు బీజేపీని కోరుకుంటు న్నారనీ, వారి మద్దతు భారీగా ఉందంటూ ఆయన చెప్పుకొచ్చారు. ఇదెలా సాధ్యమని ఇప్పుడు ఆయా తరగతుల ప్రజానీకం ముక్కున వేలేసుకుంటున్నారు. తామెప్పుడో లౌకిక వాదాన్ని బలపరిచే, సామాజిక న్యాయాన్ని అమలు పరిచే కాంగ్రెస్‌కు ఓటేసేందుకు మానసికంగా సిద్ధమైతే... ఇప్పుడు విశ్వేశ్వర రెడ్డి తమ అభిప్రాయానికి భిన్నంగా ఎలా తన ఇష్టానుసారం స్టేట్‌మెంట్లు ఇస్తారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దేశానికి ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు గారికే వీసమెత్తు విలువ, కనీస గౌరవం ఇవ్వని ప్రధాని మోడీ... కోట్లాదిగా ఉన్నబడుగు, బలహీనవర్గాల వారిని ఎలా ఉద్ధరిస్తారన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ముర్ము ఆదివాసీ, అందునా భర్త చనిపోయిన స్త్రీ కాబట్టి... ఆమెను అయోధ్య రామమందిర ప్రతిష్టాపనకు ఆహ్వానించ లేదన్న సంగతి అందరికీ తెలిసిందే. మొన్నటికి మొన్న మాజీ ఉప ప్రధాని ఎల్.కే. అద్వానీకి భారత రత్న అవార్డును ప్రదానం చేసిన సందర్భంలో ఆయన అనారోగ్యం కారణం వల్ల రాష్ట్రపతి భవన్‌కు రాలేకపోయారు. ఆ తర్వాత కొద్ది రోజులకు స్వయంగా రాష్ట్రపతితోపాటు ప్రధాని మోడీ కూడా అద్వానీ ఇంటికి వెళ్లారు. ఆయనకు భారతరత్న అవార్డును ముర్ము ప్రదానం చేశారు. ఆ సందర్భంగా మోడీ అనుసరించిన తీరు.. అత్యంత వివాదాస్పదమైంది. అద్వానీకి రాష్ట్రపతి అవార్డును అందజేస్తున్న సమయంలో మోడీ.. దర్జాగా కుర్చీలో కూర్చుని ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో సంబంధిత ఫొటోలన్నీ చక్కర్లు కొట్టటం, బీజేపీపై, మోడీపై నెటిజన్లు దుమ్మెత్తి పోయటం మనకందరికీ ఎరుకే.

ముఖ్యమైన విషయమేమంటే.. దేశంలో బీసీ కులగణనను చేపట్టాలంటూ కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీలు కోరుతూ వస్తున్నాయి. కానీ స్వయంగా తాను బీసీనని చెప్పుకునే ప్రధాని మోడీ ఈ విషయంపై నోరు విప్పరు. విధానపరంగా దానిపై ఇప్పటి వరకూ ఒక ప్రకటన కూడా చేయరు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ కోరినా పట్టించుకోరు. అంటే బీసీ కులగణన చేపడితే, వారి జనాభాకు అనుగుణంగా సీట్లు, పదవులు ఇవ్వాల్సి వస్తుంది. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించాల్సి వస్తుంది. బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, దానికి జవసత్వాలు కల్పిస్తే, మిగతా బీజేపీ నేతల పప్పులుడకవు. ఈ రకమైన కారణాల రీత్యా బీసీలను ఎదగనీయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. కానీ ఓట్ల కోసం ప్రధాని మోడీ మాత్రం బీసీల జపం చేయటం పరిపాటిగా మారింది. ఈ విషయాలన్నీ తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్న కొండా గారిని మనం ఏమనాలి..? ఇవన్నీ తెలిసి కూడా చేవెళ్ల ఓటర్లు బీజేపీకి ఓటేయాలా..? అందుకే విజ్ఞత కలిగిన ఇక్కడి ఓటర్లు... ఈసారి చైతన్యాన్ని ప్రదర్శించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఏకమై... కాషాయ పార్టీకి కర్రుగాల్చి వాత పెట్టాలంటూ చేవెళ్ల లోక్‌సభ నియోజవర్గానికి చెందిన మేధావులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులు



**ఎల్బీనగర్ (జనంసాక్షి) :** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొంగర మహేష్, జగన్మోహన్, యంజాల బిక్షపతి, నరేశ్, టిల్లు పాల్గొన్నారు.

## బీజేఆర్ మధుయాష్కి గౌడ్ నివాళులు



**ఎల్బీనగర్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ శుక్రవారం ఎల్బీనగర్‌లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలను కొనియాడారు. సుమారు 40 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధిలో తన ముద్రను వేశారని ఆయన పేర్కొన్నారు. చంపాపేట చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి కూడా మధు యాస్కిగౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమాలలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, లింగాల కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ
### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం వెంకట్ రెడ్డి

**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** ఇటీవల ఎన్నికైన రాజేంద్రనగర్ ఉప్పరపల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఉప్పరపల్లి కోర్టు సమావేశం లో అసోసియేషన్ అధ్యక్షుడిగా శీలం వెంకట్ రెడ్డి,



ప్రధాన కార్యదర్శిగా టీఎల్.శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆర్.వెంకటేశం, జాయింట్ సెక్రటరీగా తులసి రామ్ నాయక్, క్రీడా సంస్కృతి కార్యదర్శిగా కె.ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా పి.రాజశేఖర్,లైబ్రేరియన్ సెక్రెటరీగా కృష్ణ, కార్యనిర్వాహక సభ్యులుగా గుమీత్ సింగ్, ప్రతాప్ గౌడ్, శశికాంత్ రెడ్డి, జయకృష్ణ, లేడీ రెప్రజెంటేటివ్ గా భానుప్రియలకు పదవీ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు శీలం వెంక రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కలిగించిన న్యాయవాదుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతతో బార్ అభివృద్ధికి సమిష్టిగా పాటు పడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాసాని



**శేరిలింగంపల్లి (జనంసాక్షి) :** రంజన్ ఉపవాస దీక్షల సందర్భంగా శుక్రవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తన బాల్యమిత్రుడు షమీ బాయ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ ముభారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్యకారులు కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి ముదిరాజ్, రవీంద్రా చారి, వెంకటేష్ యాదవ్, స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## కులరహిత సమాజం కోసం నిరంతరం కృషి చేసిన బిజెఆర్
### రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** కులరహిత సమాజం కోసం తన జీవితాంతము కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. సంఘ సంస్కృత స్వతంత్ర సమరయోధుడు మేధావి, భారత తొలి ఉప ప్రధాని డా!! బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు అల్లేటి కిరణ్ కుమార్ అధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం బి జి ఆర్ భవన్ లో గల బాబు జగ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహం వద్ద నిర్వహించిన బిజెఆర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆ మహానీయుని కాంస్య విగ్రహాన్నికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికై కోసం కృషి చేసిన కృషివలుడు, సమసమాజ స్థాపనకై పాటు పడిన



అభ్యుదయ వాది, భారతదేశ పార్లమెంట్లో 40 సంవత్సరాలుగా వివిధ పదవులు నిర్వహించిన మేధావి, భారత తొలి ఉప ప్రధాని డా!! బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దవూర సైదులు, కళ్యాణ్, ముప్పిడి లింగా స్వామి గౌడ్, వంగూరి యాదవ రెడ్డి, పగడాల ఎల్లన్న, రాజు నాయక్, నభీ, పగిళ్ల భూపాల్ రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, సలీమ్, శ్రీధర్, హరి, శ్రావణ్, శ్రీనివాస్ గుప్తా, వంగాల శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ నాయక్, పింటూ, జహంగీర్, మధు యాదవ్, వాసుదేవుల నగేష్, వినయ్, శివలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి (జనంసాక్షి) :** స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో యావత్ భారతదేశానికి విశేష సేవలు అందించిన మహా వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేరెడ్ మెట్ చౌరస్తాలో ని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, రావుల అంజయ్య,జేఏసీ వెంకన్న,బద్దం పరుశురాం రెడ్డి పాల్గొన్నారు.



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 5(జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఆరాంఘర్, రాజేంద్రనగర్, బుద్వేల్ లో జయంతి ఉత్సవాలో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని, జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.







**మైలార్‌దేవ్‌పల్లిలో...**

రాజేంద్రనగర్, ఆరాంఘర్ చౌరస్తాలలో భాజపా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జగ్జీవన్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒక బాల్రెడ్డి సదానంద్, బాబురావు, తలారి చిన్న, మల్లేష్ యాదవ్, వై. శ్రీధర్, పాండు యాదవ్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో..**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి, అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, నాయకులు బుద్దోలు ముత్యాలు, యాలాల నరేష్, టిఆర్ఎస్వి ఇంచార్జ్ శ్రవణ్, డప్పు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**నార్సింగి మున్సిపాలిటీలో..**

నార్సింగి మునిసిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన కమీషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో మేనేజర్ యోగేష్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



**మల్కాజిగిరి (జనంసాక్షి) :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో నిర్వహించిన వేడుకలలో కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు అనిల్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను మరువలేం

**అల్వాల్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** భారతదేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో మాజీ



ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అందించిన సహకారం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి శ్రీనివాస్, సురేష్ కుమార్, సురేష్ కుమార్, అఫ్జల్, రాయుడు, సుధాకర్, శంకర్ నాయక్, అల్వాల్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## మహనీయుల స్ఫూర్తితో... మహోద్యయమై ముందుకు సాగాలి



**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** కుల రహిత సమాజ స్థాపనకు, దళితుల అభివృద్ధికి బాబూ జగ్జీవన్మ్ చేసిన సేవలు ఆదర్శనీయమని, యువత మహనీయుల స్ఫూర్తితో మహోద్యయమై ముందుకు సాగాలని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రధాన చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్. కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదవ్. మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కొండల్ ముదిరాజ్, పరుశురామ్. వెంకటేశ్వర్లు, మహిళలు, మహనీయుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన బుక్క వేణుగోపాల్



**రాజేంద్రనగర్, ఎప్రిల్ 5 (జనం సాక్షి) :** మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెఆర్ ఎక్స్ రోడ్డు, బుద్వేల్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్.



**కాప్రా, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాంధీనగర్ యూత్ సభ్యులు జె గౌతమ్, సిపియం నాయకులు కురునెల్లి వెంకట్, లోక్ సత్తా నాయకులు బి శివరామ కృష్ణ, నాయకులు జి బాలయ్య, జి రామ్ చందర్, బి రాకేష్, ఎన్ సురేష్, జి హరి, జి రాజు, డి జష్మంత్, ఎన్ దశరథ్, యు రవీందర్, యాదగిరి, ప్రనవ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



**చేవెళ్ళ, ఏప్రిల్ 05 (జనంసాక్షి)** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరవలేనివని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు మల్గారి డా వైభవ్, అనంత్ రెడ్డి లు అన్నారు. చేవెళ్ళ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.



**చేవెళ్ల, ఏప్రిల్ 04 (జనంసాక్షి) :** బాబు జగ్జివన్ రామ్ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో జగ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి ఉన్నారు.

## జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలి

### డిఆర్ఓ హరిప్రియ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మేడ్చల్ జిల్లా డిఆర్ఓ హరిప్రియ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించిన జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఏఓ రామ్మోహనరావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హైదరాబాద్, ఏప్రిల్ 05(జనంసాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లేక్ శివకుమార్ నాయుడు, శ్రీ వాస్తవ (ఎస్టేట్స్) అడ్మిన్ నలిని పద్మావతి, యాదగిరిరావు, (స్పోర్ట్స్), యుసిడి చంద్రకాంత్ రెడ్డి, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర రెడ్డి, ఎంటమాలాజి చీఫ్ డాక్టర్ రాంబాబు, యుబిడి డైరెక్టర్ శ్రీనివాసరావు, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు, అట్టడుగు వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషిని చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు.

## బాబు జగ్జీవన్ రామ్ కృషి మరువలేనిది

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** వలసవాదం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశంలో జరిగిన స్వతంత్ర ఉద్యమానికి నిర్మాణం కోసం జరిగిన సామాజిక సంస్కరణ ఉద్యమాల కన్న ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్‌లో బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్ ,దోలి రమేష్ ,ఢిల్లీ పరమేష్ , మల్లేష్ గౌడ్ ,శ్రీనివాస్ ,సంపత్ ,రాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గర్ వాపస్

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- భాజపాకు రాజీనామా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని పంపించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ ఐ సి సి ఇంచార్జ్ దీపదాస్ మున్షిలా సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శ్రీశైలం గౌడ్ తో పాటు కార్పొరేటర్లు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, కే కే ఎం ట్రస్ట్ చైర్మన్ కునా శ్రీనివాస్ గౌడ్, తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం తన సొంత ఇంటికి తిరిగి వస్తున్నట్లుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితునై తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత 27 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో తాను పనిచేశానని ఆయన గుర్తు చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి ,మహేష్ కుమార్ గౌడ్ ,సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,ఏఐసిసి పరిశీలకులు శోభారాణి, డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,సీనియర్ నేతలు కొలను హనుమంత్ రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి, జోష్న శివారెడ్డి ,చరణ్ కౌశిక్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

### రాజ్యాంగాన్ని మారుస్తాం అంటున్న బీజేపీని

# ఓడించడమే జగ్జీవన్ రామ్‌కు మనమిచ్చే నివాళులు

### దళిత ప్రజా సంఘాల నాయకులు



**తాండూరు ఏప్రిల్ 5(జనంసాక్షి) :** పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శుక్రవారం డి.ఎస్.పి కార్యాలయం ముందు మున్సిపల్ కాంప్లెక్స్ పైన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి దళిత ప్రజాసంఘాలు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం పూర్వం ఉన్న కుల అణిచివేతకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ సంస్థను స్థాపించి అంటరానితనాని రూపుమపాలని,అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించాలని కోరుతూ ఉద్యమాన్ని బాబు జగ్జీవన్ రామ్ పోరాడరని, అనంతరం ఉద్యమంలో పాల్గొనందుకు బ్రిటిష్ ప్రభుత్వం జైలుకు కూడా పంపిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అనేక సందర్భాల్లో రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేను మంత్రిగా కొనసాగుతున్నానని అది అంబెద్కర్ వల్లే సాధ్యం అయిందని చెప్పారని కానీ నేడు బ్రాహ్మణ అధిపత్యంలో ఉన్న బీజేపీ దళితులు, బీసీలు ఎదిగి రాజ్యాంగ పదవులు అనుభవిస్తుంటే భవిష్యతులో ఈ దేశాన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీలు స్వంతంగా పరిపాలించే స్థాయికి వస్తే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందనే కుట్రతో నేడు తెలివిగా రాజ్యాంగాన్ని మారుస్తాం అంటూ కొంతమంది తో ప్రచారం చెలిస్తుందని కావున ఇప్పుడు బీసీ,ఎస్సీ,ఎస్టీలు అనుభవిస్తున్న గౌరవం,మర్యాద అలాగే ఉండాలంటే కచ్చితంగా రానున్న ఎన్నికల్లో బీజేపీ ని ఓడగొట్టాల్సిందేనని అన్నారు. 80 శాతంగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ లకేమో 50 శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెపుతూ 5 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వెనుకాల బీజేపీ నాయకుల దుర్బుద్ధి తెలుస్తుందన్నారు. ధర్మం పేరుతో రాజకీయం చేస్తూ,అవినీతి పరుల వదిలేది అనుకుంటూ ప్రచారం చేస్తూ అదే అవినీతి పరులను చేర్చుకుంటు గురివింద గింజ సమేత చెపుతున్నారని కావున అబద్ధాల, కార్పొరేట్ వ్యాపారస్తుల బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టడానికి పాపక్ష పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కృషిచేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, సిపిఎం జిల్లా కార్యవర్గ శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కే .చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, కౌన్సిలర్ శోభరాణి, దళిత సంఘం సీనియర్ నాయకులు డప్పు అంజిలప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న, గుమ్మడి, రత్నం, వై. రాములన్న, రఘు, నర్సింలు, నరేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు



**కాప్రా, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** కుషాయిగూడ బిఆర్ అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అతిథిగా హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ అసోసియేషన్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, చల్ల వెంకటేష్, లడ్డు, బాల్ నర్సింహా, చిట్టి, నందు, కార్తిక్, అర్జున్ నాయకులు బాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, యాదగిరి, బాల్ నర్సింహా, యాదగిరి, వెంకట్ రెడ్డి బి ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు క్యాత దినేష్, సభ్యులు యాదయ్య, నాని, కృష్ణ, నవీన్, సత్తి, శ్రీనివాస్, నర్సింహా, నందు, బాలరాజు, బన్నీ, సాయి, నవీన్, కొండల్, మల్లేష్, లక్ష్మణ్, జనార్దన్, పంజల బాబు గౌడ్, కళ్యాణ్, అఖిల్ పాల్గొన్నారు.



## మహనీయునికి ఘన నివాళులు

**కాప్రా, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** కాప్రా జమ్మిగడ్డ బి.జె.ఆర్ కాలనీలో బాబు జగజీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్ఫూర్తి గ్రూప్ సభ్యులు శ్రీమన్నారాయణ కేకే ప్రసాద్ బాబు, గొడుగు యాదగిరిరావు, కోమటి రవి, ప్రసాద్ బాబు, రాజమల్లు, జ్ఞానమాల టీం తాడూరి గగన్ కుమార్, ఎస్.ఏ రహీం, నర్సింహ్మా చారి, రవి నాయక్, దయానంద్, మెకానిక్ కొండల్, జాషువా రాములు, నాగేష్ సాయికుమార్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బుయ్యని



**బషీరాబాద్,ఏప్రిల్ 05 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద సిద్ధార్థ, మానస నూతన వధూవరులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, దారాసింగ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్,శంకరప్ప,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్,వెంకటేష్ మహారాజ్,రోహిత్ మహారాజ్,రాకేష్ మహారాజ్, శ్రావణ్ కుమార్,పవన్ ఠాకుర్, నరేష్ చౌహన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సభ్యులకు అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానం



**కొడంగల్ ఏప్రిల్05(జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బి. వెంకటయ్య, జాయింట్ సెక్రెటరీ యం. కృష్ణంరాజు,స్పోర్ట్స్ అండ్ అథారిటీ కార్యదర్శి కె. రాములును అంబేద్కర్ ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజాసంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఏమైనా సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గం అధ్యక్షులు యు. రమేష్ బాబు,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, మాసాని వెంకటయ్య, భీమరాజ్, పట్టణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కె. శేఖర్,కే. ప్రవీణ్,సింగర్ బలరాం, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మలకప్ప,కొత్తూరు అంబేద్కర్ సంఘ అధ్యక్షులు లక్ష్మణ్,డి. ఏసు,చౌదర్పల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఉద్యోగుల క్రికెట్ పోటీలు..



**కాప్రా, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఉద్యోగ నిర్వహణలోని ఒత్తిడి తగ్గించేందుకు ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని మేడ్చల్ మల్కాజిగిరి న్యాయస్థానాల ఉద్యోగులు సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మల్కాజ్గిరి మేడ్చల్ కుకట్పల్లి కోర్టు ఉద్యోగులకు శుక్రవారం చేర్యాల లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. కోర్టు ఉద్యోగులు ఉల్లాసంగా క్రికెట్ పోటీలో పాల్గొన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు కృష్ణమోహన్ లు మాట్లాడుతూ.. . మల్కాజి గిరి, మేడ్చల్, కూకట్ పల్లి కోర్టు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా ఉద్యోగుల్లో స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు దుర్గాప్రసాద్, కమలాకర్, రాధాకృష్ణ, ఎండి. ఖాజా, ప్రవీణ్ గౌడ్, అనిత, సునీత, జ్యోతిర్మయిలతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్



**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 (జనం సాక్షి)** స్వాతంత్ర్య సమరయోధులు, దళితుల వికాసం కోసం కృషి చేసిన కృషివలుడు, మొట్టమొదటి భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శుక్రవారం నాడు ఎల్బీనగర్ లోని కామినేని చౌరస్తా సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి మహనీయుని సేవలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కౌలే జగన్నాథం మాట్లాడుతూ కుల రైతు సమాజం కోసం తన జీవితాంతం గురించి చేసిన మహనీయుడు సంఘ సంస్కృత స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.